ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## కేజ్రీవాల్‌కు మళ్లీ షాక్
### పిటిషన్ తిరస్కరణ

2లో..

సంపుటి: 1 | సంచిక: 348 | పేజీలు: 4 | వెల: రూ.3/- | ఆదివారం 24 మార్చి 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్


# తెలంగాణపై కాంగ్రెస్ ఫోకస్

### 14 సీట్లు టార్గెట్
### రాహుల్ భారీ సభకు ఏర్పాట్లు



హైదరాబాద్, మార్చి 23 (ప్రభాత ఉదయం): అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి పవర్‌లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. పార్లమెంట్ ఎన్నికల్లోనూ మెజార్టీ సీట్లే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తోంది. సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో అభ్యర్థుల ఎంపిక, ప్రచారంలో దూకుడు పెంచింది. ఈ క్రమంలోనే తెలంగాణలో భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు టీ- కాంగ్రెస్ సిద్ధం అవుతోంది. ఏప్రిల్ మొదటి వారంలో హైదరాబాద్ శివారులోని తుక్కుగూడలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని కాంగ్రెస్ నేతలు నిర్ణయించారు. ఈ సభకు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ హాజరుకానున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి. ఈ తుక్కుగూడ సభలోనే పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ మేనిఫెస్టోను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విడుదల చేయనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ అగ్రనేతలు హాజరు కానుండటంతో పాటు.. పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోను ఏఐసీసీ హైదరాబాద్‌లోని రిలీజ్ చేస్తుండటంతో టీ-కాంగ్రెస్ ఈ సభను ప్రతిష్టాత్మకంగా తీసుకోనుంది. పకడ్బందీగా ఏర్పాట్లు చేసి సభను గ్రాండ్ సక్సెస్ చేయాలని కాంగ్రెస్ సిద్ధం అవుతోంది. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మొత్తం 17 సీట్లకు గాను 14 ఎంపీ సీట్లను గెలిచి తీరాలని కాంగ్రెస్ పార్టీ టార్గెట్‌గా పెట్టుకుంది. ఎన్నికలయ్యేంత వరకు ముఖ్య నేతలందరూ కలిసికట్టుగా బాధ్యతలను పంచుకోవాలనీ, కార్యకర్తల వెన్నంటి ఉండాలని ఆ పార్టీ తెలంగాణ నేతలు నిర్ణయించుకున్నారు. ఇప్పటికే పార్టీ ముఖ్య నేతలతో సమావేశం అయిన సీఎం రేవంత్ రెడ్డి గతంలో తమకు విజయం తెచ్చిపెట్టిన మల్కాజిగిరి ఎన్నికల మోడల్‌ను రాష్ట్రమంతటా అనుసరించా లని ఇప్పటికే పార్టీ ముఖ్యులకు రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. అందులో భాగంగా ఒకట్రెండు రోజుల్లోనే అన్ని నియోజకవర్గాల్లో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ , అసెంబ్లీ, బూత్ స్థాయిల్లో మూడంచెలుగా పార్టీ సమన్వయ కమిటీలను ఏర్పాటు చేస్తారు. పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి కమిటీలో ఏఐసీసీ పరిశీలకులతో పాటు అక్కడి పార్టీ ముఖ్యులు సభ్యులుగా ఉంటారు. రాష్ట్రంలో ఒక్కో పార్లమెంట్

..మిగతా 2లో



## నేను చేరలేనంత దూరం కాదు. దొరకనంత దుర్గం..
### సీఎం రేవంత్ ఆసక్తికర ట్వీట్



తాను చేరలేనంత దూరం కాదు దొరకనంత దుర్గం కాదంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర ట్వీట్ చేశారు. ఈ మేరకు ఆయన ఓ వీడియోను ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. రేవంత్ రెడ్డిని శనివారం వివిధ కులసంఘాల ప్రతినిధులు కలిశారు. అలాగే 317 జీవో బాధిత ఉద్యోగులు కూడా కలిశారు. ఇందులో భాగంగా మహబూబ్ నగర్‌కు చెందిన రెవెన్యూ ఉద్యోగి దయాకర్ కలిశారు. జీవో 317 వల్ల ఇబ్బందులను ముఖ్యమంత్రికి వివరించారు. ఎన్నికలు ముగియగానే జీవో 317 ఇబ్బందులను పరిష్కరిస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఉద్యోగి దయాకర్ ముఖ్యమంత్రిని కలిసి ఆయన మెడలో కండువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చారు. ఆ తర్వాత ఓ దరఖాస్తును ముఖ్యమంత్రి చేతికి ఇచ్చారు. తర్వాత ఆయనతో కలిసి ఫొటో దిగారు. ఇందుకు సంబంధించిన వీడియోను రేవంత్ రెడ్డి షేర్ చేస్తూ ట్వీట్ చేశారు. 'నేను చేరలేని దూరం కాదు దొరకనంత దుర్గం కాదు సామాన్యుడు మనిషిని నేను సకల జన హితుడను నేను అని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.



## కవితకు మరో మూడు రోజుల కస్టడీ
### విచారణకు సహకరించడం లేదన్న ఈడీ

న్యూఢిల్లీ, మార్చి 23 (ప్రభాత ఉదయం): ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఈడీ కస్టడీ మరో మూడు రోజులు పొడిగించారు. ఇప్పటికే ఏడు రోజుల పాటు ఈడీ అధికారులు ప్రశ్నించారు. కస్టడీ గడువు ముగియడంతో రౌస్ అవెన్యూ కోర్టులో కవితను ఈడీ అధికారులు

..మిగతా 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలనాలు
### ఎస్ఐబీలో ఓఎస్డీ సొంత సైన్యం, విదేశాల నుంచి పరికరాలు కొనుగోలు..!



హైదరాబాద్, మార్చి 23 (ప్రభాత ఉదయం): తెలంగాణలో హాట్ టాపిక్‌గా మారిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ఇప్పటికే ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావును అరెస్ట్ చేసి విచారిస్తుండగా.. మరింత మంది ఉన్నతాధికారుల పాత్ర ఉన్నట్టు బయటపడుతోంది. ఇద్దరు అదనపు ఎస్పీలను అదుపులోకి తీసుకున్న పంజాగుట్ట పోలీసులు వారిని విచారించారు. గతంలో ఇంటెలిజెన్స్‌లో పనిచేసిన భుజంగరావు, ప్రస్తుతానికి ఇంటెలిజెన్స్‌లో పనిచేస్తున్న తిరుపతన్నను అదుపులోకి తీసుకొని విచారించారు. అయితే ప్రణీత్ రావు విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. అప్పటి ఓఎస్డీ

..మిగతా 2లో



## భువనగిరి, నల్గొండ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు ఖరారు
### కేసీఆర్ కీలక ప్రకటన

హైదరాబాద్, మార్చి 23 (ప్రభాత ఉదయం): లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో భువనగిరి, నల్గొండ ఎంపీ స్థానాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అభ్యర్థులను ప్రకటించారు. భువనగిరి నుంచి క్యామ మల్లేశ్, నల్గొండ నుంచి కంచర్ల కృష్ణారెడ్డిని అభ్యర్థులుగా శనివారం ప్రకటించారు. సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పద్మారావు గౌడ్ ను ఎంపిక చేసిన గులాబీ బాస్.. మరో రెండు స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేశారు. దీంతో ఒక్క హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించింది. ఈసారి ముగ్గురు సిట్టింగ్ ఎంపీలకు మరోసారి అవకాశం ఇచ్చిన కేసీఆర్.. ఒక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి కూడా టికెట్ ఇచ్చారు. ఐదుగురు బీసీలకు అవకాశం కల్పించగా.. ఇద్దరు విశ్రాంత అధికారులకు సైతం టికెట్లు కేటాయించారు. సికింద్రాబాద్ ఎంపీ స్థానం నుంచి అటు, సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా పద్మారావు గౌడ్ ను కేసీఆర్ శనివారమే ప్రకటించారు. ఈ మేరకు ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతలతో శనివారం చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఆయన గతంలో డిప్యూటీ స్పీకర్, ఎక్సైజ్ శాఖ మంత్రిగా ఉన్నారు. కాగా, సికింద్రాబాద్ స్థానం నుంచి కాంగ్రెస్ తరఫున దానం నాగేందర్ బరిలో నిలవగా.. బీజేపీ తరఫున కిషన్ రెడ్డి పోటీ చేస్తున్నారు.

..మిగతా 2లో



## కేసీఆర్ ఫ్యామిలీలో మరో అరెస్ట్
### కన్నారావును అదుపులోకి తీసుకున్న పోలీసులు



హైదరాబాద్, మార్చి 23 (ప్రభాత ఉదయం): తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుటుంబంలో మరో అరెస్ట్ జరిగింది. భూ కబ్జా చేశారన్న ఆరోపణలపై ఆయన అన్న కుమారుడు కన్నారావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రంగారెడ్డి జిల్లాలోని ఆదిభట్ల గ్రామంలో రెండు ఎకరాల భూమిని కన్నారావు కబ్జా చేశారనే ఫిర్యాదు అందటంతో పోలీసులు ఈ చర్య తీసుకున్నారు. కేసీఆర్ అన్న కుమారుడితో పాటు మరో 38 మందిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారని సమాచారం. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. దీనికి సంబంధించి మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

## మాస్కోలో మారణకాండ
### 115 చేరిన మృతుల సంఖ్య, 11 మంది అరెస్ట్



మాస్కో, మార్చి 23 (ప్రభాత ఉదయం): రష్యా రాజధాని మాస్కోలో ఉగ్రవాదులు జరిపిన మారణకాండలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. క్రాకస్ సిటీ కన్సర్ట్ హాల్‌లో శుక్రవారం ఐసిస్ తీవ్రవాదులు ఒడిగట్టిన దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య ఇప్పటి వరకు 115 చేరింది. 145 మంది గాయపడ్డారు. మరోవైపు ఈ ఘటనకు సంబంధించి 11 మందిని శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో నలుగురు ఉగ్రవాదులు కూడా ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. రష్యన్స్ శాసనసభ్యుడు అలెగ్జాండర్ ఖిన్‌స్టెయిన్ మాట్లాడుతూ..

..మిగతా 2లో

# కవితకు మరో మూడు రోజుల కస్టడీ



మొదటి పేజీ తరువాయి...

హాజరుపరిచారు. విచారించాల్సింది ఇంకా చాలా ఉందని.. ఈ కస్టడీలో కవిత నుంచి ఎలాంటి సమాచారం రాలేదని కోర్టుకు తెలపడంతో మూడ్రోజులపాటు కస్టడీకి న్యాయస్థానం అంగీకరించింది. ఐదు రోజుల కస్టడీ కావాలని కోరగా కోర్టు మాత్రం మూడ్రోజులకే అనుమతిచ్చింది. విచారణకు కవిత సహకరించడం లేదని ఈడీ ఆరోపించింది. సమీర్ మహీంద్రతో కలిపి కవితను ప్రశ్నించాలని తెలిపింది. లిక్కర్ స్కామ్ లో రూ. కోట్లలో లంచాలు అందాయని ఈడీ పేర్కొంది. సౌత్గ్రూప్కు రూ.100కోట్లు చేరాయని ..కవిత ఫోన్ డేటాను తొలిగించినట్లు తమ దర్యాప్తులో తేలిందని ఈడీ కోర్టుకు తెలియజేసింది. అలాగే ఆమె కుటుంబ సభ్యుల వివరాలను ఇవ్వడం లేదని ఈడీ తరఫు లాయర్ అన్నారు. కవిత మేనల్లుడి వ్యాపారానికి సంబంధించిన వివరాలు అడిగినట్లు ఈడీ తెలిపింది. ప్రస్తుతం కవిత మేనల్లుడి ఇంట్లో సోదాలు జరుగుతున్నాయని పేర్కొంది. కవితను ఆమె మొబైల్ ఫోన్కు సంబంధించిన ఫోరెన్సిక్ సైన్స్ నివేదికతో విచారిస్తున్నామని ఈడీ తరఫు లాయర్ తెలియజేశారు. సోదాల్లో మేనల్లుడి ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. అంతకుముందు కోర్టులోపలికి వెళ్తూ ఆమె.. ఈడీ విచారణపై అసహనం వ్యక్తంచేశారు. ఏడాది నుంచి అడిగిన వివరాలే మళ్లీ మళ్లీ అడుగుతున్నారని అన్నారు. తనపై పెట్టింది రాజకీయ కేసని, తప్పుడు కేసని, ఉద్దేశపూర్వకంగా పెట్టిన కేసని వ్యాఖ్యానించారు. తన అరెస్టు పూర్తిగా చట్ట విరుద్ధమని, కోర్టులో న్యాయపోరాటం చేస్తామని చెప్పారు. ఎన్నికల సమయంలో అరెస్టులు పూర్తిగా రాజకీయ దురుద్దేశమనని.. ఈసీ జోక్యం చేసుకోవాల్సి ఉందన్నారు. కేసులో మరికొన్ని అంశాలపై విచారణ జరపాల్సి ఉందని ఈడీ తరపు న్యాయవాది కోర్టులో వాదించారు. నలుగురి స్టేట్మెంట్లతోపాటు కిక్ బ్యాగ్స్ గురించి కవితను అడిగామని చెప్పారు. లిక్కర్ కేసులో కోట్ల రూపాయలు చేతులు మారయన్నారు. డాక్టర్ల సూచన ప్రకారం కవితకు మందులు, డైట్ ఇస్తున్నామని తెలిపారు. మరో వైపు కవిత భర్త అనిల్ బంధువుల ఇళ్లలో ఈడీ అధికారుల విస్తృత సోదాలు నిర్వహిస్తున్నారు. అనిల్ సోదరితో పాటు పలువురు బంధువుల ఇళ్లలో సోదాలు చేస్తున్నారు. లిక్కర్ స్కాం ద్వారా వచ్చిన సొమ్మును అనిల్ డైరక్టర్ గా ఉన్న కంపెనీ ద్వారా ఆస్తులు కొన్నట్లుగా గతంలో ఈడీ ఆరోపించింది. ఆ దిశగానే ఇప్పుడు సోదాలు జరుగుతున్నట్లుగా తెలుస్తోంది. ఈడీ విచారణకు అనిల్ హాజరు కావాల్సి ఉన్నా పది రోజుల తర్వాత వస్తానని లేఖ రాశారు.

## అడిగిన ప్రశ్నలనే మళ్లీ అడుగుతున్నారు.. అరెస్టు చట్ట విరుద్ధం - కల్వకుంట్ల కవిత

ఈడీ అధికారులు అడిగిన ప్రశ్నలనే పదే పదే అడుగుతున్నారని బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. తన అరెస్టు ఒక కుట్ర అని ఆమె ఆరోపించారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కుంభకోణం కేసులో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు ఢిల్లీ కోర్టులో ఎలాంటి ఊరట లభించలేదు. ఆమెను 26వ తేదీ వరకు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ కస్టడీని పొడగించింది. అయితే వాస్తవానికి కవితను 5 రోజుల పాటు కస్టడీలో ఉంచాలని ఈడీ కోరింది. కానీ దానికి నిరాకరించింది. మూడు రోజులు మాత్రమే ఈడీ కస్టడీకి అనుమతి ఇచ్చింది. ఢిల్లీలోని కోర్టు అవెన్యూ కోర్టుకు వెళ్లే ముందు కల్వకుంట్ల కవిత మీడియాతో మాట్లాడారు. "ఇది రాజకీయ కేసు, కల్పిత కేసు. ఇది తప్పుడు కేసు. దీనిపై పోరాడుతున్నాం. ఈడీ అధికారులు పదే పదే అవే ప్రశ్నలను అడుగుతున్నారు." అని ఆమె తెలిపారు. కాగా.. దేశ రాజధానిలో మద్యం లైసెన్సుల్లో భారీ వాటాకు ప్రతిఫలంగా ఆప్ కు రూ.100 కోట్లు ముడుపులు ఇచ్చినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 'సౌత్ గ్రూప్'లో కల్వకుంట్ల కవిత కీలక సభ్యురాలు అని ఈడీ ఆరోపించింది. ఇదిలా ఉండగా.. ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఈడీ అధికారులు కవిత బంధువుల ఇళ్లలోనూ సోదాలు నిర్వహిస్తున్నారు. న్యూఢిల్లీ, హైద్రాబాద్ లో సోదాలు చేపడుతున్నారు. న్యూఢిల్లీలోని ఆప్ ఎమ్మెల్యే గులాబ్ సింగ్, హైద్రాబాద్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బంధువుల ఇళ్లలో జరుపుతున్నారు.




# భువనగిరి, నల్గొండ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు ఖరారు

మొదటి పేజీ తరువాయి...

**బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు వీరే**

నాగర్ కర్నూల్ - ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
మహబూబ్ నగర్ - మన్నె శ్రీనివాస్ రెడ్డి
సికింద్రాబాద్ - పద్మారావు గౌడ్
భువనగిరి - క్యామ మల్లేశ్
నల్గొండ - కంచర్ల కృష్ణారెడ్డి
మెదక్ - వెంకట్రామిరెడ్డి
కరీంనగర్ - వినోద్ కుమార్
పెద్దపల్లి - కొప్పుల ఈశ్వర్
జహీరాబాద్ - గాలి అనిల్ కుమార్
ఖమ్మం - నామా నాగేశ్వరరావు
చేవెళ్ల - కాసాని జ్ఞానేశ్వర్
మహబూబాబాద్ - మాలోతు కవిత
మల్కాజిగిరి - రాగిడి లక్ష్మారెడ్డి
ఆదిలాబాద్ - ఆత్రం సక్కు
నిజామాబాద్ - బాజిరెడ్డి గోవర్ధన్
వరంగల్ - కడియం కావ్య

కాగా.. హైదరాబాద్ నుంచి పోటీలో బీసీ అభ్యర్థినే కేసీఆర్ ఖరారు చేయనున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఒకవేళ అదే జరిగితే.. రిజర్వుడ్ పోగా మిగిలిన 12 సీట్లల్లో 6 సీట్లు అంటే 50 శాతం బీసీలకే కేటాయించినట్లు అవుతుంది. కాగా.. ఎస్సీ, ఎస్టీ రిజర్వుడ్ పోగా మిగిలిన 12 స్థానాల్లో ఓసీలకు 6 సీట్లను కేటాయించారు. వాటిలో నాలుగు రెడ్లకు, ఒకటి కమ్మ, ఒకటి వెలమ సామాజిక వర్గానికి బీఆర్ఎస్ కేటాయించింది. అభ్యర్థుల ఎంపికలో గులాబీ బాస్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ఆ పార్టీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.



## అత్తాపూర్‌లో ఘనంగా కాముని దహనం

రాజేంద్రనగర్, మార్చి 23(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ లో కాముని దహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం అత్తాపూర్ గ్రామంలో స్థానిక నాయకులు మిద్దెల సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కాముని దహన కార్యక్రమానికి పెద్దలు కొండకళ్ళ మోహన్ రెడ్డి పాల్గొని వెలిగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు జయరాం రెడ్డి, బి శ్రీనివాస్ రెడ్డి, శంకరప్ప గౌడ్, బాలకృష్ణ , కుమ్మరి శంకర్, శ్రీరాములు, గ్రామ యువకులు, బస్తీ వాసులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు.

## శంషాబాద్ జెడ్పిటిసి నీరటి తన్విరాజు

**చేవెళ్ల పార్లమెంటులో కాసాని జ్ఞానేశ్వర్ దే విజయం: జెడ్ పి ఫ్లోర్ లీడర్ తన్వి రాజు ముదిరాజ్.**



శంషాబాద్, మార్చి 23 (ప్రభాత ఉదయం) రాబోయే పార్లమెంట్ సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం పై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేస్తామని రంగారెడ్డి జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నేరటి తన్వి రాజు ముదిరాజ్ దీమా వ్యక్తం చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ బలమైన శక్తిగా ఎదిగిందని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ద్వారానే జిల్లా ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని రాజేంద్రనగర్. చేవెళ్ల. శేరిలింగంపల్లి. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలో గత శాసనసభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో విజయం సాధించారని తిరిగి పార్లమెంట్ ఎన్నికల్లో కూడ ప్రజలు టిఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టబోతున్నారని జ్యోశ్యం చెప్పారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పిన కల్లబొల్లి మాటలు నమ్మి ప్రజలు కాంగ్రెస్ను గెలిపించాలని కేవలం మూడు నెలల్లోనే కాంగ్రెస్ పార్టీ పనితీరు బట్టబయలు అయిందని అన్నారు. ఒకే దఫా రెండు లక్షల రూపాయలు రైతు రుణ మాఫీ చేసినామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు రైతుల రుణాలను మాఫీ చేయలేదని అన్నారు. గ్రామాలలో ఎక్కడ చూసినా మంచినీటి సమస్య విలయతాండవం చేస్తున్నదని తన్వి రాజు అన్నారు. విజ్ఞులైన చేవెళ్ల నియోజకవర్గం ఓటర్లు గతంలో రెండు సార్లు టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపించారని ఈసారి కూడా కారు గుర్తుకు ఓటేసి టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్. అరికెపూడి గాంధీ. కాలే యాదయ్య నేతృత్వంలో నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. టిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు పార్టీ అభ్యర్థిని గెలిపిస్తాయని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా కృషిచేసి పార్టీ అభ్యర్థి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

## మాజీ ఎంపీపీ తిరుమల్ రెడ్డి ఆశయాల కోసం ముందుకు సాగుదాం

**మార్కెట్ యార్డ్ చైర్మన్ సువర్ణమ్మ**


ప్రజా నాయకుడు తిరుమల్ రెడ్డికి నివాళులర్పిస్తున్న ఆయన సతీమణి సువర్ణమ్మ

ఐజ, మార్చి 23(ప్రభాత ఉదయం) స్వర్గీయ మహానేత మాజీ ఎంపీపీ పి.తిరుమల్ రెడ్డి ఆశయాల కోసం నిరంతరం ప్రజల్లో ఉంటూ ముందుకు సాగుతామని ఆయన సతీమణి, అలంపూర్ మార్కెట్ యాడ్ చైర్మన్ పి సువర్ణమ్మ అన్నారు. శనివారం అయిజ మండలంలోని ఉత్తనూర్ గ్రామంలో మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత పి.తిరుమల్ రెడ్డి రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి అలంపూర్ మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ పి.సువర్ణమ్మ ఆధ్వర్యంలో మహానేత తిరుమల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.గ్రామంలో ప్రజలందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు.ఆయన జ్ఞాపకార్థమై విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా స్వర్గీయ తిరుమల్ రెడ్డి సతీమణి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పి.సువర్ణమ్మ మాట్లాడుతూ... స్వర్గీయ పి.తిరుమల్ రెడ్డి అయిజ మండల ప్రజల అభివృద్ధి పట్ల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు.ఆయన సేవలు వెలకట్టలేనివని అన్నారు. రైతుల అభివృద్ధి కై నిరంతరం కృషి చేశారన్నారు.ప్రతియేటా గ్రామంలో రైతుసంబరాల పేరిట రాష్ట్ర స్థాయిలో క్రీడాపోటీలు నిర్వహించి అయిజ మండలానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు.ఆయన ఎక్కడున్నా ఆయన ఆత్మకు శాంతి కలిగేందుకు భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,అభిమానులు, విద్యార్థులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణపై కాంగ్రెస్ ఫోకస్

మొదటి పేజీ తరువాయి...

నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. నియోజకవర్గ స్థాయి కమిటీలో ఎమ్మెల్యే లేదా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, ప్రతి మండలం నుంచి ముఖ్య నేతలుంటారు. బూత్ స్థాయి కమిటీల్లో ఆ పరిధిలోని చురుకైన పార్టీ సభ్యులు ఐదుగురికి అవకాశం కల్పిస్తారు. బూత్ కమిటీలో ఉండే ఐదుగురే ఈ సారి ఎన్నికల్లో అత్యంత కీలక పాత్ర పోషించనున్నారు. ఈ ఎన్నికలకు వీరే సైనికులుగా నిలబడతారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పార్టీ అభ్యర్థికి ఆ బూత్‌లో వచ్చిన ఓట్ల సంఖ్య బూత్ కమిటీ సభ్యుల పని తీరుకు ప్రాతిపదికగా ఉంటుందని అన్నారు.బూత్ కమిటీల్లో ఉన్న సభ్యులకు భవిష్యత్తులో తగిన గుర్తింపునిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య నేతలతో ఈ సందర్భంగా చెప్పారు. పనితీరును బట్టి త్వరలో నియమించే ఇందిరమ్మ కమిటీల్లో వారికే ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు.

# మాస్కోలో మారణకాండ

మొదటి పేజీ తరువాయి...

దాడి చేసిన వ్యక్తులు పారిపోయారని.. రష్యాలోని బ్రయాన్స్క్ ప్రాంతంలో కారును వెంబడించి ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు చెప్పారు. నిందితుల కారులో పిస్టల్, అసాల్ట్ రైఫిల్‌కు సంబంధించిన మ్యాగజైన్, తజకిస్థాన్‌కు చెందిన పాస్‌పోర్టులు లభించాయని తెలిపారు. మరో ఇద్దరు నిందితులు కాలినడకన సమీపంలోని అడవిలోకి పారిపోయారని పేర్కొన్నారు. అనంతరం వారిని కూడా అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. కాగా పశ్చిమ మాస్కోలోని కాన్సర్ట్ హాల్‌లోకి దుండగులు విరుచుకుపడి కాల్పులు జరిపిన జరిపిన సంగతి తెలిసిందే. కాల్పులతో పాటు బాంబులు విసిరి బీభత్సం సృష్టించారు. దాడికి తామే బాధ్యులమని ఉగ్రవాద సంస్థ ఐసిస్ ఇప్పటికే ప్రకటించింది.

**మాస్కోలో ఉగ్రదాడి.. రష్యాకు అండగా ఉంటాం: ప్రధాని మోదీ**

రష్యా రాజధాని మాస్కోలో జరిగిన భారీ ఉగ్రదాడిపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. క్రాకస్ సిటీ కన్సర్ట్ హాల్‌లో ఐసిస్ ఉగ్రసంస్థ పాల్పడిన ఘాతుకాన్ని భారత్ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. రష్యాకు, అక్కడి ప్రజలకు భారత్ అండగా ఉంటుందని పేర్కొన్నారు. 'మాస్కోలో జరిగిన దారుణమైన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. మా ఆలోచనలు, ప్రార్థనలు ఎప్పటికీ వారి కోసం ఉంటాయి. ఈ విషాద సమయంలో రష్యా ప్రభుత్వానికి, ప్రజలకు భారత్ సంఘీభావంగా నిలుస్తుంది' అని ట్విటర్‌లో పేర్కొన్నారు.

## కేజ్రీవాల్‌కు మళ్లీ షాక్..
# పిటిషన్ తిరస్కరణ



న్యూఢిల్లీ, మార్చి 23 (ప్రభాత ఉదయం): ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు హైకోర్టులో మళ్లీ చుక్కెదురైంది. అరెస్ట్, ఈడీ కస్టడీపై ఆదివారం లోపు అత్యవసర విచారణ జరపాలంటూ హైకోర్టులో కేజ్రీవాల్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే న్యాయస్థానం తిరస్కరించింది. హోలీ పండుగ కారణంగా సోమ, మంగళవారాల్లో కోర్టుకు సెలవు ఉన్నందున మార్చి 27వ తేదీ బుధవారమే కేసు నమోదు చేస్తామని అధికారులు తెలిపారు. దీంతో మరోసారి కేజ్రీవాల్‌కు తీవ్ర నిరాశ ఎదురైంది. కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు ఢిల్లీ హైకోర్టు తాజాగా నిరాకరించింది. ఈ పిటిషన్‌పై బుధవారం విచారణ చేపడతామని పేర్కొంది. మార్చి 28 వరకు ఈడీ కస్టడీ విధించటం చట్టవిరుద్ధమని కేజ్రీవాల్ న్యాయవాదులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మార్చి 24 ఆదివారంలోపు దాఖలు చేసిన పిటిషన్‌ను అత్యవసరంగా విచారించాలని పిటిషన్‌లో కోరారు. అత్యవసర విచారణ కోసం కేజ్రీవాల్ తరపు అడ్వకేట్ ప్రయత్నం చేశారు. కానీ ఢిల్లీ హైకోర్టు అత్యవసరణ విచారణకు అనుమతించకపోవటంతో ఆప్ శ్రేణులు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను గురువారం అరెస్ట్ చేశారు. అనంతరం కోర్టు.. ఏడు రోజుల ఈడీ కస్టడీకి అనుమతి ఇచ్చింది. దీన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ వేయగా.. విచారణ చేపట్టేందుకు కోర్టు నిరాకరించింది.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలనాలు

మొదటి పేజీ తరువాయి...

ప్రభాకర్ రావు ఆదేశాలతోనే ప్రతిపక్షనేతల ఫోన్లు ట్యాపింగ్ చేసినట్లు ప్రణీత్ రావు వెల్లడించారు. ఎస్ఐబీలో ప్రభాకర్ రావు సొంత సైన్యాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు చెప్పారు. నల్గొండ ఎస్పీగా పని చేస్తున్న సమయంలోనే ఎస్పీతో పరిచయం ఏర్పడిందని ప్రణీత్ తెలిపారు. తనతో పాటు మరికొందరిని ఎస్ఐబీలోకి తీసుకెళ్లినట్లు వెల్లడించారు. ఇక ప్రణీత్ రావుకు యాక్సిలరేటరీ ప్రమోషన్ ఇప్పించేందుకు ప్రభాకర్ రావు ఉన్నతాధికారులపై ఒత్తిడి చేసినట్లు తెలిసింది. ప్రణీత్ రావు ప్రమోషన్ ఫైల్ తిప్పి పంపడంతో ఓ ఉన్నతాధికారిపై అప్పటి ముఖ్యనేతకు ప్రభాకర్ రావు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ప్రణీత్ రావుకు ప్రమోషన్ ఇచ్చి తీరాల్సిందేనంటూ పట్టడంతో పాటు.. ప్రమోషన్ ఫైల్‌పై సంతకం చెయ్యాలంటూ ప్రభుత్వ పెద్దలతో ఉన్నతాధికారికి ఫోన్ చేయించినట్లు తెలిసింది. అనంతరం తన సొంత సైన్యంతో 2017లో ప్రభాకర్ రావు విదేశీ పర్యటనకు వెళ్లారు. రష్యా , ఇజ్రాయెల్‌లో పర్యటించి అక్కడి నుంచే నిఘా పరికరాల కొనుగోలు చేశారు. నిఘా పరికరాల కొనుగోలులో రవిపాల్ అనే సాంకేతిక నిపుణుడి సహకారం తీసుకున్నట్లు విచారణలో వెల్లడైంది. ఇజ్రాయెల్ నుంచి హై ఎండ్ నిఘా పరికరాలు కొనుగోలు చేశారు. టార్గెట్ చేసిన వ్యక్తులకు మూడువందల మీటర్ల దూరం నుంచే వారి ఫోన్లు ట్యాప్ చేసే సామర్థ్యం ఉన్న ట్యాపింగ్ పరికరాలు తెప్పించారు. 2018 నుంచి పూర్తి స్థాయిలో ప్రతిపక్షనేతలపై ప్రభాకర్ రావు నిఘా పెట్టించినట్లు తెలిసింది. రేవంత్ కుటుంబసభ్యులు, బంధువులపైనా నిఘా ఉంచినట్లు విచారణలో వెల్లడైంది. రేవంత్‌తో మాట్లాడిన వారి వివరాలు గత ప్రభుత్వంలోని ముఖ్యులకు ప్రభాకర్ రావు చేరవేసినట్లు తెలిసింది. ప్రతిపక్ష నేతలతో పాటు డిపార్ట్‌మెంట్‌లోని ఉన్నతాధికారులు, బీఆర్ఎస్ నేతల ఫోన్ సంభాషణలను తన టీం రికార్డు చేసినట్లు ప్రణీత్ రావు ఒప్పుకున్నాడు.

## బీజేపీ-జేడీఎస్ మధ్య కుదిరిన పొత్తు

బెంగళూరు, మార్చి 23 (ప్రభాత ఉదయం): మొత్తానికి కర్ణాటకలో బీజేపీ-జేడీఎస్ మధ్య పొత్తు కుదిరింది. అలాగే సీట్ల పంకాలు కూడా ఖరారయ్యాయి. మొత్తం కర్ణాటకలో 28 లోక్‌సభ స్థానాలకు గాను బీజేపీ 25 సీట్లలో, జేడీఎస్ 3 సీట్లలో పోటీ చేయనున్నాయి. ఈ మేరకు రెండు పార్టీల మధ్య ఒప్పందాలు కుదిరాయి. ఈ విషయాన్ని కర్ణాటక బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి రాధా మోహన్ దాస్ అగర్వాల్ శనివారం ప్రకటించారు. మొత్తం 28 లోక్‌సభ స్థానాలకు గాను బీజేపీ 25 సీట్లలో జేడీఎస్ మద్దతుతో పోటీ చేయనుండగా, జేడీఎస్ 3 సీట్లలో బీజేపీ మద్దతుతో పోటీ చేయనుంది. కర్ణాటలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ రెండో విడతల్లో జరగనున్నాయి. ఏప్రిల్ 26న, మూడో ఫేజ్‌లో భాగంగా మే 7న జరుగనున్నాయి. రెండో విడత పోలింగ్‌లో కర్ణాటకలోని 14 సీట్లకు పోలింగ్ జరగనుంది. వాటిలో బెంగళూరు సెంట్రల్, బెంగళూరు నార్త్, బెంగళూరు రూరల్, బెంగళూరు సౌత్, చామరాజనగర్, చిక్‌బల్లాపూర్, చిత్రదుర్గ, దక్షిణ కన్నడ, హస్సన్, కోలార్, మాండ్య, మైసూరు, తుంకూరు, ఉడిపి చిక్‌మగళూరు ఉన్నాయి. మూడో దశలో మిగిలిన 14 స్థానాలకు పోలింగ్ జరగనుంది. వాటిలో చిక్కోడి, బెల్గాం, బాగల్‌కోట్, బిజాపూర్, గుల్బర్గా, రాయచూర్, బీదర్, కొప్పల్, బళ్లారీ, హవేరి, ధార్వాడ్, ఉత్తర కన్నడ, దేవనాగెరె, షిమోగా ఉన్నాయి.దేశ వ్యాప్తంగా ఏడు దశల్లో పోలింగ్ జరగనుంది. తొలి విడత ఏప్రిల్ 19న ప్రారంభం కాగా.. చివరి విడత జూన్ 1న ముగియనుంది. ఇక జూన్ 4న ఫలితాలు విడుదల కానున్నాయి. ఇదిలా ఉంటే ఈసారి రికార్డ్ స్థాయిలో సీట్లు సాధించాలని మోడీ సర్కార్ భావిస్తోంది. ఎన్డీఏ కూటమి 400కు పైగా సీట్లను సాధించాలని కంకణం కట్టుకుంది. ఈ మేరకు మోడీ కూడా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. వికసిత భారత్‌కు మద్దతు తెల్పాలని కోరుతున్నారు. ఇదిలా ఉంటే ఇటీవలే కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి కుమారస్వామికి హార్ట్ సర్జరీ జరిగింది. ప్రస్తుతం ఆయన కోలుకుంటున్నారు.

# నీటిని ప్రతి ఒక్కరు సంరక్షించుకోవాలి: జలమండలి జిఎం చంద్రశేఖర్


జల దినోత్సవం లో మాట్లాడుతున్న జిఎం చంద్రశేఖర్


నీటి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరిస్తున్న అధికారులు


నీటి సంరక్షణ పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న జలమండలి అధికారులు

రాజేంద్రనగర్, మార్చి23(ప్రభాత ఉదయం) నీటిని ప్రతి ఒక్కరూ సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని జలమండలి రాజేంద్రనగర్ డివిజన్ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ ప్రజలకు సూచించారు. శనివారం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా పుష్పగిరి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ... పర్యావరణాన్ని కాపాడుకున్నప్పుడే భూగర్భ జలాలు అడుగంటి పోకుండా ఉంటాయని లేదంటే భవిష్యత్ తరాలకు నేటి లభ్యత ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. అందుకోసం ప్రతి ఇంటి యజమాని తమ ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకొని నీటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బుద్వేల్ జలమండలి మేనేజర్ రామ్ నర్సింహారెడ్డి, పుష్పగిరి రూరల్ డెవలప్మెంట్ సొసైటీ కార్యదర్శి యాదగిరి, జల మండలి కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# చెత్తను స్వచ్ఛ ఆటోలకే ఇవ్వాలి



చెత్త ను స్వచ్ఛ ఆటోలకు ఇవ్వాలని శివరాంపల్లిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న మహిళా సంఘాల సభ్యులు



బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయ వద్దని సూచిస్తున్న అధికారులు, మహిళా సంఘాల సభ్యులు

## డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ రాధారాణి

బుద్వేల్, మార్చి23(ప్రభాత ఉదయం) : చెత్తను స్వచ్ఛ ఆటో లకు ఇవ్వాలని, బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయవద్దని పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం అని సూచిస్తూ శనివారం రాజేంద్రనగర్ సర్కిల్ అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ విభాగం అధికారులు, పారిశుద్ధ్య విభాగం అదికారులు , మహిళా సంఘాల సభ్యులతో కలిసి శివరాంపల్లి బస్తీలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సమాజ హితం కోరి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్ రాధారాణి, పారిశుద్ధ్య విభాగం డి ఈ శ్రీనివాస్ తెలిపారు. నెల నెల రూ. 100 చెల్లించి ఇంటి ముందుకు వచ్చే స్వచ్ఛ ఆటో లకు తడి, పొడి చెత్తను వేరువేరుగా చేసి అందజేయాలన్నారు . స్వచ్ఛ ఆటోలకు చెత్తను ఇవ్వడం వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా ఆరోగ్యవంతమైన జీవితాన్ని జీవిస్తూ సమాజానికి మంచి చేసిన వారమవుతామన్నారు.

**చెత్త కుప్పలు లేకుండా చూడాలి :**

రాజేంద్రనగర్ సర్కిల్లో 115 వరకు చెత్తవేసే ప్రాంతాలు ఉన్నాయని, వాటిలో 15 చెత్తకుప్పలను సర్కిల్ పారిశుద్ధ్య విభాగం అధికారులు తొలగించడం జరిగిందని డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాధా రాణి తెలిపారు. మిగతా 100 పాయింట్స్ జీవీపీలను తొలగించడానికి మహిళా సంఘాల సభ్యుల చేత ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. వారం రోజులపాటు ఈ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకుండా ప్రజలకు సూచనలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ లక్ష్మణ్ , హేమలత తో పాటు పారిశుద్ధ్య సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



శివరాంపల్లి లో కాముని దహనం చేస్తున్న స్థానిక నాయకులు

# శివరాంపల్లిలో ఘనంగా కాముని దహనం

రాజేంద్రనగర్, మార్చి 23(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లిలో హెూలీ వేడుకల్లో భాగంగా ప్రతి ఏడాది నిర్వహించే దహన కార్యక్రమం స్థానిక నాయకులు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సదాల సూర్య రెడ్డి, మాదూరి ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నమ్మించి గొంతు కోసే నాయకులకు పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్ రాకుండా చేయాలి

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్ర నగర్, మార్చి 23(ప్రభాత ఉదయం): ఎక్కడో వరంగల్ లో ఉన్న వ్యక్తిని తీసుకువచ్చి చేవెళ్ల గడ్డపై బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపిస్తే నమ్మించి గొంతు కోసినట్టు కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా దుర్మార్గమైన చర్య అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు. శనివారం పరిగి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును గెలిపించేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని రాజేద్రనగర్ ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి,కాలే యాదయ్య,ఎమ్మెల్సీ వాణి దేవి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్,మహేష్ రెడ్డి,చేవెళ్ల పార్లమెంట్ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు చేవెళ్ల పార్లమెంట్లో గులాబీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలను కోరారు.



బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల ఆహ్వాన పత్రికను మాజీ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కి అందజేస్తున్న దళిత సంఘాల నాయకులు

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలకు రండి


బుద్వేల్, మార్చి23(ప్రభాత ఉదయం) : ఏప్రిల్5వ తేదీన రాజేంద్రనగర్ సర్కిల్ ఆరాంఘర్ బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తాలో నిర్వహించనున్న మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యములో మాజీ పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని శనివారం కలసి ఏప్రిల్ 5న నిర్వహించనున్న బాబు జగ్జీవన్ రామ్ జయంతికి హాజరు కావాలని జయంతి ఉత్సవ కమిటీ తరపున ఆహ్వానించడం జరిగింది . కొండ విశ్వేశ్వర్ రెడ్డి ని కలసిన వారిలో ఉత్సవాల కమిటీ అధ్యక్షులు పచ్చ నర్సింగరావు, ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం,కోశాధికారి రగడంపల్లి శ్రావణ్ , నాయకులు అన్నపురెడ్డి భీమార్జున్ రెడ్డి, కోరని దయానంద్, ప్రీతమ్ రాజ్, పంబాల రాజు, బర్ల సుమన్, ఎడ్లకాడి చంద్ర శేకర్, కవ్వగూడెం గౌతమ్, పోయిల వికాస్ తదితరులు ఉన్నారు.




షహిద్ దినోత్సవం లో పాల్గొన్న ఎర్వ కుమార స్వామీ తదితరులు

# భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌లను స్మరించుకున్న ప్రజలు

బుద్వేల్, మార్చి23(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మధుబన్ కాలనీ అంగన్వాడి కేంద్రంలో శనివారం షహీద్ దివస్ నిర్వహించారు. నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో దేశ భక్తులు భగత్ సింగ్, రాజ్ గురు, సుక్ దెవ్ చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఎర్వ కుమార స్వామీ మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్య వాదులను తరిమివేయడానికి, భారతమాత విముక్తి సంకెళ్లను తెంచడానికి అతి చిన్న వయసులో ఉరి కంబాల కు వేలాడిన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్ లను గుర్తు చేసుకోవడం పూర్వ జన్మ సుకృతమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రమేష్ రెడ్డి, గొంట్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ముగ్గురు ధైర్య శాలులు నిండు యవ్వనంలో ఉండి, వారి ప్రాణాలను త్యాగం చేశారన్నారు. వారి తదనంతర తరాలు స్వేచ్ఛా వాయువులను పీల్చుకోగలగాలనే ఆశయంతో వారు అలా చేశారన్నారు.దేశం కోసం ప్రాణాలర్పించిన సమరయోధులను ఎన్నటికీ మరవం అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కుడికల రాజేశ్వరి, శోభ, డి సునీత, సాయి, మంగాదేవి పాల్గున్నారు.



గాడిదపై యేసయ్య



గాడిదపై యేసయ్య వస్తుండగా హోసన్న జయము అంటున్న ప్రజలు

# నేడు మట్టల ఆదివారం

## చర్చీలలో ప్రత్యేక ప్రార్థనలు

బుద్వేల్, మార్చి23(ప్రభాత ఉదయం) : ఈ నెల 24న క్రైస్తవులు చర్చీలలో మట్టల ఆదివారం నిర్వహిస్తారు. గుడ్ ఫ్రైడే కు ముందు వారం మట్టల ఆదివారం ప్రార్థనలు నిర్వహించి 2024 సంవత్సరాల క్రితం యేసు క్రీస్తు భూలోకంలో చేసిన కార్యములను గుర్తు చేసుకుంటారు. మత్తయి21: 1 లో వ్రాయబడి ఉన్నట్లు లేఖనము నెరవేర్పు కోసం ఇది జరిగినదని క్రైస్తవులు విశ్వసిస్తారు. జెకర్యా 9:9 లో చెప్పిన వాక్యానికి ఇది నెరవేర్పు అని నమ్ముతారు. దేవుడైన యేసుక్రీస్తు దీనులను ప్రేమించడానికి వచ్చాడని, ఆయన తనకు తాను తగ్గించు కొని జీవించారని దీన్ని ద్వారా తెలుసు కోవచ్చు. గాడిద మీద యేసయ్య కూర్చొని రావడం వల్ల ఆ గాడిదకు ఎంతో ధన్యత వచ్చిందని క్రైస్తవులు గుర్తుచేసుకుంటారు. అలాగే ఆయనను నమ్ముకున్న ప్రజలు ఎంత పేద వారైనా, పాపులైన ఆయనను నమ్ముకుంటే అవన్నీ నిర్మలమై ధన్యులవుతారని భావిస్తారు. గాడిద పై కూర్చుని యేసయ్య వచ్చినప్పుడు ఆయనకు ప్రజలు దావీదు కుమారుడా జయము జయము అన్నట్లు ఆయనను నమ్ముకున్న వారికి కూడా అదే విధమైన జయము, ప్రజలలో లభిస్తుందని క్రైస్తవ సమాజం నమ్ముతారు. అందు కోసం ఆదివారం చర్చిలలో ఈత మట్టలు చేత పట్టుకొని హెూసన్నా జయము అని పాటలు పాడుతూ ఆనందం తో ప్రార్థనలలో పాల్గొంటారు.

**ఈ నెల 29న గుడ్ ఫ్రైడే :**

ఈ నెల 29న గుడ్ ఫ్రైడే ప్రార్థనలు చర్చీలలో నిర్వహిస్తారు. యేసు ప్రభువు ను సిలువ వేసిన సమయంలో ఆయన సిలువలో పలికిన ఏడు మాటలను ద్యానిస్తారు.

**31న ఈస్టర్ ఆరాధన లు :**

యేసుక్రీస్తు సిలువ వేయబడిన రోజును గుడ్ ఫ్రైడే గా భావించే క్రైస్తవులు తిరిగి ఆయన మూడవ దినమున లేచాడని (పునరుతానం) భావించి ఈస్టర్ ఆరాదనలు చేస్తారు. అందు కోసం చర్చీలలో ఏర్పాట్లు చేస్తున్నారు.



వెంకటేశ్వర కాలనీలో భగత్‌సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

# షహీద్ దినోత్సవంలో పాల్గొన్న సీపీఎం నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు

బుద్వేల్, మార్చి23(ప్రభాత ఉదయం) : సీపీఎం పార్టీ దాని అనుబంధ సంఘాలు డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ 93వ వర్ధంతులను నిర్వహించారు. వెంకటేశ్వర కాలనీ బుద్వేల్ రైల్వే స్టేషన్ ఎదురుగా శనివారం ఈ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జి. కురుమయ్య పాల్గొని మాట్లాడుతూ, భగత్ సింగ్, రాజ్ గురు , సుఖ్ దేవ్ తదితరులు ఈరోజు తమ ప్రాణాలు దేశం కోసం పణంగా. పెట్టిన రోజు అన్నారు. నాటి బ్రిటిష్ ప్రభుత్వాన్ని వారు గడ గడ వణికించారన్నారు. ఇలాంటి అమరులు ఎందరో పోరాటాలు చేసి ప్రాణాలిస్తే భారతదేశానికి స్వతంత్రం చేకూరిందని అన్నారు.ఇలాంటి భారతాన్ని సమపాలలో పాలించాల్సిన పాలకులు కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారన్నారు. భారతదేశాన్ని పరిపాలిస్తున్న బీజేపీ ప్రధాని మోడీ ప్రభుత్వం సమైక్య దేశంలో మతాల మధ్యన విద్వేషాలు రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. కులాలు, మతాలు కలిపి సమ జీవనం అనుకొని పాలించవలసిన భారతదేశాన్ని తమకు అధికార మంద బలం ఉందని ప్రధాని మోడీ , బీజేపీ ప్రభుత్వం దుర్మార్గం చేస్తున్నదని ఉన్నారు. వీటికి ఉదాహరణలు విపక్ష పార్టీల పైన ఈడీ, సి.బి.ఐ తదితర అధికారాలను ఉపయోగిస్తూ జారండ్ ముఖ్యమంత్రి హేమంత్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను, ఢిల్లీ క్యాబినెట్ మినిస్టర్స్ సిసోడియా, తెలంగాణ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లను అరెస్టులే ఉదాహరణలు అన్నారు. విపక్ష పార్టీల పట్ల జరుగుతున్న దాడులను సీపీఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బి వెంకట స్వామి, ఎం. బాలస్వామి , డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు బి.రాఘవేంద్ర, జి.చైతన్య.. మౌలాలి. లక్ష్మణ్ నాయక్. తదితరులు పాల్గొన్నారు.



ఆంజనేయులుకు రాష్ట్ర వడ్డెర సంఘం ఉపాధ్యక్ష నియామక పత్రం అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు వేముల వెంకటేష్

# వడ్డెర కులస్తుల అభివృద్ధికి కృషి

## వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఆంజనేయులు

## నియామక పత్రం అందజేసిన జాతీయ అధ్యక్షుడు వేముల వెంకటేష్

రాజేంద్రనగర్, మార్చి 23 (ప్రభాత ఉదయం) వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఆంజనేయులు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మేరకు రాజేంద్రనగర్ అత్తపూర్ లోని వడ్డెర సంఘం రాష్ట్ర కార్యాలయంలో శనివారం ఆంజనేయులుకు నియామక పత్రాన్ని వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల వెంకటేష్ నియామక పత్రాన్ని అందజేశారు.వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల వెంకటేష్ మాట్లాడుతూ...చేతి వృత్తి కరువై దుర్భర జీవితం వెళ్లదీస్తున్న వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. వడ్డెర కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.వడ్డెరలను ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి బీసీ-ఏ నుంచి ఎస్టీ జాబితాలోకి మార్చాలని కోరారు.వృత్తి రీత్యా ప్రమాదవశాత్తు మరణిస్తే 20 లక్షల ఇన్సూరెన్సు వర్తింపచేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఆంజనేయులు మాట్లాడుతూ... వడ్డెరులకు సంబంధించిన సంక్షేమ పథకాలను వడ్డెర కులస్తులకు అందేలా ఎల్లవేళల కృషి చేస్తానని తెలిపారు.అదేవిధంగా అందరిని కలుపుకొని పనిచేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి మనికొండ మునిసిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్,చిన్న శ్రీశైలం యాదవ్,రాజ్ పాల్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.



రాష్ట్ర డైరీ డెవలప్మెంట్ ఫెడరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ను సన్మానిస్తున్న బుద్వేల్ నాయకులు

# పాడి పరిశ్రమ అభివృద్ధి కోసం కృషి చేస్తా

## ఫెడరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్

రాజేంద్రనగర్, మార్చి 23(ప్రభాత ఉదయం) రైతులకు వ్యవసాయంతో పాటు ఉపాధి కల్పించే పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ ఫెడరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. శనివారం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జ్ఞానేశ్వర్ ముదిరాజును డైరీ డెవలప్మెంట్ చైర్మన్ గా నియమించిన సందర్భంగా బుద్వేల్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు పంబాల జనార్ధన్, దేవదాస్ గౌడ్, పెండ్యాల శ్రీధర్ లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు వెళు తుందన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందడంతో పాటు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు బతకాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందన్నారు.

# తేనెటీగల పెంపకంతో రైతుకు ఎంతో మేలు

## ఉప కులపతి డాక్టర్ నీరజ ప్రభాకర్



శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఉపకులపతి డాక్టర్ నీరజ ప్రభాకర్




శిక్షణ పొందిన వారితో డాక్టర్ నీరజ ప్రభాకర్

రాజేంద్రనగర్, మార్చి23(ప్రభాత ఉదయం) తేనెటీగల పెంపకంతో రైతుకు ఎంతో దోహదపడుతుందని కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ నీరజా ప్రభాకర్ అన్నారు. శనివారం జిల్లా స్థాయి లో ఈనెల 18 నుండి 22 వరకు తేనెటీగలు పెంపకం పై శిక్షణ పొందిన అభ్యర్థులకు ఉపకులపతి నీరజా ప్రభాకర్ సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నీరజా ప్రభాకర్ మాట్లాడుతూ... తేనెటీగల పెంపకం వలన కూరగాయల, పూల ఫలసాయం పెరుగుతుంది అన్నారు. తేనె టీగల పెంపకం వలన రైతులకు తేనె, ఇతర ఉత్పత్తులైన రాజాహారం, తేనెటీగల విషం, మైనం వంటివి లభిస్తుందని సంజ ప్రభకాణ్ తెలియజేస్తారు. ఈ కార్యక్రమం జాతీయ తెనెటీగల బోర్డు జాతీయ తెనెటీగల పెంపకం తేనె మిషన్ అర్థిc సహకారం అందించింది. ఈ కార్యక్రమం కూరగాయల పరిశోధన ఆధ్వర్యంలో ఔషద , సువాసన మొణల పరిశోధిన కేంద్రంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ద్రాక్ష పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ టి. సురేష్ కూమర్, జ్ఞానం, దక్షిణ తెలంగాణ వాతావరణ మండలం అధిపతి డాక్టర్ డి. అనిత కుమారి, ప్రధాన శాస్త్ర వేత్త, కూరగాయల పరిశోన స్థానం అధిపతి,బోదన, బోగనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో బిఆర్ఎస్ భారీ మెజారిటీతో

# విజయం సాధించటం ఖాయం

### మాజీ మంత్రి సబితా రెడ్డి

పరిగి, మార్చి23(ప్రభాత ఉదయం) మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో గత పదేళ్లలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ స్థానం టిఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని మాజీ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శనివారం పరిగి లో ఏర్పాటు చేసిన బి ఆర్ ఎస్ కార్యకర్తల సమావేశానికి మాజీ మంత్రి సబితా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ... పదవుల కోసం పాకులాడే నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం లో భారత్ రాష్ట్ర సమితి బలంగా ఉందని ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ నాయకత్వం పటిష్టంగా ఉందని గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల బి.ఆర్.ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ... బి ఆర్ ఎస్ శ్రేణులు ప్రతి గ్రామంలో మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో పనిచేసిన అభివృద్ధి, ప్రజల సంక్షేమ పథకాలను వివరిస్తూ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వాణి దేవి, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## భగత్ సింగ్ బలిదాన్ దివాస్

కొత్తకోట,మార్చి23(ప్రభాత ఉదయం) కొత్తకోట పట్టణ కేంద్రం లోని చౌరస్తా నందు హిందూ వాహిని ఆధ్వర్యంలో భగత్ సింగ్ బలిదాన్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. భగత్ సింగ్, రాజ్గురు, సుఖ్ దేవ్ ల కి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో హిందు వాహిని కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



స్వర్గీయ మాజీ జెడ్పిటిసి గంగిరెడ్డి ఖాఘనాథ్ రెడ్డికి నివాళు లర్పిస్తున్న గద్వాల మున్సిపల్ చైర్మన్ కేశవ్

## ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన నాయకుడు గంగిరెడ్డి ఖగన్నాథ్ రెడ్డి: మున్సిపల్ చైర్మన్ బి ఎస్ కేశవ్

ఎర్రవల్లి, మార్చి 23(ప్రభాత ఉదయం) ప్రజాహితం కోసం నిరంతరం పనిచేసిన నాయకుడు స్వర్గీయ మాజీ జెడ్పిటిసి గంగిరెడ్డి ఖాఘనాథ్ రెడ్డి అని గద్వాల్ మున్సిపల్ చైర్మన్ బి ఎస్ కేశవ్ అన్నారు. శనివారం ఎర్రవల్లి మండలంలోని షేక్ పల్లె గ్రామంలో నిర్వహించిన స్వర్గీయ ఖఘనాథ్ రెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో హాజరైన మున్సిపల్ చైర్మన్ కేశవ్ పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాంపురం రఘు, క్రాంతి పాల్గొన్నారు.

## భగత్ సింగ్ బలిదానమే దేశ భవిష్యత్ తరాలకు స్వేచ్ఛ

### కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్



కూకట్‌పల్లి, మార్చి 23 (ప్రభాత ఉదయం) దేశమాత దాస్య శృంఖలాలను తెంచేందుకు తన ప్రాణాలనే పణంగా పెట్టిన గొప్ప దేశభక్తుడు షాహిద్ భగత్ సింగ్ అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కొనియాడారు. ఈ సందర్భంగా నేడు భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సునీల్ యాదవ్, గూడెపు నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి బస్టాండ్ లోని ఆయన విగ్రహానికి బండి రమేష్ పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణత్యాగం చేసి నాటి దేశభక్తులందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. నేటి యువత భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకుని వ్యక్తిగత అభివృద్ధిని సాధిస్తూ దేశాభివృద్ధిలోనూ పాలుపంచుకో వాలన్నారు. భగత్ సింగ్ బలిదానం దేశ భవిష్యత్ తరాలకు స్వేచ్ఛను అందించేందుకు ఉపయోగపడిందన్నారు. ఇలాంటి స్వేచ్ఛను యువత దుర్వినియోగం చేయరాదన్నారు. భగత్ సింగ్ తో పాటు ఉరికంభమెక్కిన రాజ్ గురు, సుఖదేవ్ లు కూడా చిరస్మరణీయులని, బండి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, ఏ బ్లాక్ అధ్యక్షులు పి నాగిరెడ్డి, సీపీఐ నాయకులు గూడెపు కొండల్ రావు, సీపీఐ నాయకులు వెంకట్ రెడ్డి, మేకల సుదర్శన్, వీరస్వామి, మేకల రమేష్, గోవింద్ గౌడ్, కృష్ణవేణి, జ్యోతి, మేఘ, తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిను అత్యంత మెజార్టీతో గెలిపించాలి

### జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ప్రేమ కుమార్



కూకట్‌పల్లి, మార్చి 23 (ప్రభాత ఉదయం) కూకట్ పల్లి నియోజకవర్గం కె.పి.హెచ్.బి కాలనీ 5వ ఫేస్ పార్క్ నందు మోడీ మీట్ గ్రీట్ కార్యక్రమములో బాగంగా బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటెల రాజేందర్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైనారు. కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ప్రేమ కుమార్ ఈటెల రాజేందర్ ను సాదరంగా ఆహ్వానించారు. కొద్దిసేపు పార్క్ లోని వాకర్స్ మరియు జనసేన నాయకులు, బీజేపి నాయకులతో కలసి అల్పాహారం చేశారు. మాజీమంత్రి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ మల్కాజిగిరిలో స్వయంగా భారత ప్రధాన మంత్రి మోడీ ఎన్నికల ప్రచారం ప్రారంభించాలని తెలిపారు. యావత్ తెలంగాణ మోడీ ఆలోచనతో 370 సీట్లకు పైగా బీజేపీ సొంతంగా గెలవాలనే నినాదన్ని నిజం చేయాలని.. దాంట్లో మల్కాజిగిరి కూడా ఉండాలని చెప్పి వారు సమర శంఖం పురించండం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమకారుడిగా నా చరిత్ర మీ కళ్ళ ముందు కదలాడుతుందని, ఏ అకుంఠిత దీక్ష కోసమైతే పోరాడేమో అదంతా మీ కళ్ళ ముందు ఉందని, తొలి ఆర్థిక మంత్రిగా, కరోనా సమయంలో ఆరోగ్య మంత్రిగా పనిచేసిన విషయం కూడ మీరు చూశారని, మల్కాజ్గిరిలో పార్లమెంట్ అభ్యర్థిగా నేను మీ ముందుకి వచ్చానని, ఇక్కడ బిగ్గెస్ట్ ఛాలెంజ్ నిరుద్యోగమని, భారత ప్రభుత్వ సహకారంతో స్కిల్ డెవలప్మెంట్ సంస్థలతో మేక్ ఇన్ ఇండియా ను మేడిన్ ఇండియా అనే నినాదంతో ఈ నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తానని మాట ఇస్తున్నానని అన్నారు. కేంద్రంలో మోడీ సర్కారు ఉంది కాబట్టి దరఖాస్తు పెట్టి దండం పెట్టే అవసరం లేకుండా మీ బిడ్డగా వాటిని పరిష్కారం చేస్తానని ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. అనంతరం జనసేన పార్టీ ఆఫీస్ లో భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని ప్రేమ కుమార్ పిలుపు మేరకు జనసేన పార్టీ ఆఫీస్ కు ఈటెల రాజేందర్ విచ్చేసి భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.



## శంషాబాద్ ఇన్స్‌పెక్టర్ నరేందర్ రెడ్డిని సన్మానించిన సురేష్ కుమార్

శంషాబాద్. మార్చి 23(ప్రభాత ఉదయం ) సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని శంషాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల నియమితులైన నరేందర్ రెడ్డిని టిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం కలిసి సన్మానించారు. నరేందర్ రెడ్డి ఇటీవల శంషాబాద్ కు బదిలీ కాగా జిల్లా టిఆర్ఎస్ పార్టీ నాయకుడు రాచమల్ల సురేష్ కుమార్. టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రాపోలు పెంటన్న ( రాజ్ కుమార్ ). లీగల్ సెల్ నాయకుడు కోనమోల శ్రీనివాస్. పెదిరిపాటి మురళి గౌడ్ శాలువాతో సన్మానించి బొకే అందజేశారు.




భగత్‌సింగ్‌కు నివాళులు అర్పిస్తున్న మహబూబ్ నగర్ ఎంపీ బిజెపి అభ్యర్థి డీకే అరుణ

## భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం: డీకే అరుణ

### ఇవాళ భగత్ సింగ్ 90వ వర్ధంతి

### మహబూబ్ నగర్ లో భగత్ సింగ్ విగ్రహానికి నివాళులు అర్పించిన బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డి కె అరుణ

మహబూబ్ నగర్,మార్చి23(ప్రభాత ఉదయం):స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకెళ్లాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎంపీ బిజెపి అభ్యర్థి డికె అరుణ పిలుపునిచ్చారు. శనివారం భగత్ సింగ్ 90వ వర్ధంతి సందర్భంగా శనివారం మహబూబ్ నగర్ లో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.స్వాతంత్ర సంగ్రామంలో భగత్ సింగ్ పోరాట పటిమను స్మరించుకున్నారు.

## జిమ్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



శంషాబాద్, మార్చి 23(ప్రభాత ఉదయం) శంషాబాద్ లోని జిమ్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఆదివారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలో ఆదివారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 15.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సబ్ స్టేషన్ పరిధిలో గల ప్రాంతాల లో కొత్త 132 కె.వి విద్యుత్ లైన్ల ఏర్పాటు కారణంగా కింది ప్రాంతాలలో విద్యుత్ నిలిపివేయబడుతుందన్నారు. సబ్ స్టేషన్ పరిధిలోని ఓంకార్ క్యారియర్స్ ప్రాంతంలో గల విద్యుత్ అంతరాయానికి ప్రజల సహకరించాలని ఆయన కోరారు.



## సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గౌడ్

హైదరాబాద్,మార్చి 23(ప్రభాత ఉదయం) సికింద్రాబాద్ లోక్‌సభ స్థానానికి బీఆర్ఎస్ పార్టీ తమ అభర్థిని ప్రకటించింది. పార్టీ సీనియర్ నేత, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌ను ఎంపీ అభ్యర్థిని ఖరారు చేస్తూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. ఈ మేరకు లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేసీఆర్ శనివారం పార్లమెంట్ నియోజకవర్గ నేతలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయం మేరకు సికింద్రాబాద్ అభ్యర్థిగా పద్మారావు పేరును ఖరారు చేశారు. కాగా ఇప్పటి వరకు 14 స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించింది. భువనగిరి, నల్గొండ, హైదరాబాద్ పార్లమెంట్ స్థానాలకు ఇంకా అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.




## విద్యార్థులు జాతీయస్థాయిలో క్రీడల్లో రాణించాలి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

### శంషాబాద్ విమానాశ్రయంలో నీ డెకత్లన్ 16 వ సబ్ జూనియర్ తెలంగాణ స్టేట్ రోల్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలు ప్రారంబించిన ఎమ్మెల్యే

శంషాబాద్, మార్చి 23(ప్రభాత ఉదయం) శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పరిధి లోని డెకథ్లాన్ వద్ద శనివారం సబ్ జూనియర్ తెలంగాణ స్టేట్ రోల్ బాల్ 16 వ ఛాంపియన్షిప్ పోటీలను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో హైదరాబాద్ మహబూబ్ నగర్. మేడ్చల్, జనగాం, రంగారెడ్డి జిల్లాలకు చెందిన స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. రోల్ బాల్ అండర్ 16 పోటిలో పాల్గొన్న జట్ల చిన్నారులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆశీర్వదించి శుభాకంక్షలు తెలిపారు. ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... శంషాబాద్ ఎయిర్ పోర్ట్ ప్రాంగణంలో రాష్ట్ర స్థాయి రోల్ బాల్ అటల పోటీలు ప్రారంబించడం సంతోషమని అన్నారు. యువత ఇలాంటి పోటిల్లో పాల్గొని రాష్ట్రానికి మంచి పేరు తేవాలని సూచించారు..నేషనల్ లెవెల్ పోటీల్లో విద్యార్థులు పాల్గొని విజయం సాధించాలని ఆయన సూచించారు..ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా రెడ్డి,రాష్ట్ర నాయకుడు గణేష్ గుప్తా,మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు చంద్రారెడ్డి,మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు దూడల వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నీరటి రాజు ముదిరాజ్, పొలాను మహేందర్ రెడ్డి రఫి ఖాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ఏడు గ్యారంటీ లేదని గడప గడపకి తిరిగి చెప్పండి

### యువనేత పట్నం రెనిష్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం



కూకట్‌పల్లి, మార్చి 23 (ప్రభాత ఉదయం) మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం నివాసంలో కార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమారుడు రెనిష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రెనిష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఇప్పుడు కనిపిస్తున్న ఐక్యత ఒక సానుకూల రాజకీయ పరిణామం కాబట్టే కాంగ్రెస్ పార్టీ బలంగా కనిపిస్తుందని అన్నారు. మల్కాజ్ గిరికి మోడీ వచ్చి ఏడు పథకాల గురించి మాట్లాడారు ఏడు గ్యారంటీలకు నో వారంటీ లేదని ప్రతి గడప తిరిగి నాయకులు, కార్యకర్తలు చెప్పాలన్నారు. అదే విధంగా కాంగ్రెస్ ఆరు గ్యారంటీల గురించి వివరంగా చెప్పాలన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోలో పెట్టిన ప్రతి హామీలు అమలుచేస్తూ ముందుకు పోతుందన్నారు. దానినే కార్యకర్తలు బూత్ లెవల్లో ప్రచారం చేసి సునీత మహేందర్ రెడ్డిని అతధిక మెజారిటీతో గెలిపించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానాన్ని ఎట్టి పరిస్థితుల్లో గెలిపించుకోవాలన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 14 ఎంపీ స్థానాలు గెలువబోతుందని ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, మధు గౌడ్, మల్లికార్జున్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా యాదవ్, సత్యం, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, బి బ్లాక్ అధ్యక్షురాలు సంధ్య, మహిళా డివిజన్ అధ్యక్షులు మారుతి, కృష్ణవేణి, రజిత, భారతమ్మ, జోజోమ్మ, జ్యోతి, రాధా, విజయ లక్ష్మి, పవన్, ఫణి కుమార్, అరవింద్ రెడ్డి, గోవింద్ గౌడ్, కుశ్రు , చున్ను పాషా, నజీర్, నర్సింహా చారి, రాజశేఖర్ రెడ్డి, ప్రకాష్ ముదిరాజ్, జహంగీర్, కలికోట బాలరాజ్, కలికోట మహేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్, శ్రావణ్, వెంకటేష్, అరుణ్ గౌడ్, ఎం. యుగంధర్ రెడ్డి, శేఖర్ గజానంద్, జల్లా శివ, ఎన్ఎస్ యూఐ సూర్య, నరేష్, మదారి శ్రీను, వినోద్, టింకు, కనకయ్య ముదిరాజ్, జుబేర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు న్యాయం

### మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరి వర్ధన్ రెడ్డి

### పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు నల్లేరు మీద నడకే

కూకట్‌పల్లి,మార్చి23 (ప్రభాత ఉదయం) ఇక బిఆర్ఎస్ పార్టీ పని అయిపోయిందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కు చెందిన బొచ్చా రాజా, స్వరూప గౌడ్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పథకాలను అమలు చేస్తుంటే భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీలు తట్టుకోలేకపోతున్నాయన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 14 సీట్లు రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు షేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ కు చెందిన పలువురు నాయకులు తో పాటు ఎంతోమంది పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్ మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం లో భారత రాష్ట్ర సమితి నాయకులు కబ్జాలకు పాల్పడుతూ దొంగే దొంగ... దొంగ... అన్నట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు షేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు ఉపయోగపడే విధంగా అమలు చేయడం ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో కూడా టిఆర్ఎస్, బిజెపిలకు చెందిన ఎంతో మంది కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ, బి బ్లాకు అధ్యక్షులు వేణు, సీనియర్ నాయకులు బాలాజీ నగర్ డివిజన్ ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు సంజీవరావు, మేకల మైకల్, యాదగిరి, 114 డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్, 115 డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రేష్మ, పొన్నం రజిత, పనింద్ర, రాజేష్ గౌడ్, సతీష్, యూత్ కాంగ్రెస్ రాజు, వాణి, సుజాత , తదితరులు పాల్గొన్నారు.




Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.